

బాలప్పబాడలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు స్వాగతం పలుకుతున్న ఓటర్లు



కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధులను అభ్యర్థిస్తున్న అభ్యర్థి కాలేరు వెంకటేశ్

# మరోసారి ఆశీర్వదించండి

- మా మద్దతు కాలేరుకే అంటున్న ప్రజలు
- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్

కాచిగూడ,నవంబర్ 24: అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా కారు దూసుకుపోతుంది.అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు శుక్రవారం ప్రజలు, యువకులు, మహిళలు బ్రహ్మరథం పడుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే నియోజకవర్గంలోని అన్ని పార్టీల కంటే బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో మొదటి స్థానంలో ఉందని చెప్పవచ్చు. బీఆర్ఎస్ అభ్యర్థికి డివిజన్‌లోని బాలప్పబాడ,కుర్మబస్తీ, లింగంపల్లి, చెప్పల్‌బజార్, తదితర ప్రాంతాల్లోని ఏ బస్తీ, కాలనీకి వెళ్లిన మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పడుతూ ఆదరిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ప్రజలందరితో మమేకమవుతూ ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని అమ్మా.. అన్నయ్యా.. తమ్ముడు, చెల్లెమ్మ, అక్కయ్య బాగున్నావా అంటూ..సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ చిరునవ్వుతో పలుకరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తుండటంతో ఓటర్లు మా ఓటు నీకే వేస్తామని హామీ ఇస్తున్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం అభ్యర్థి గెలుపు సులువుగా మారిందని సంక్షేమ ఫలాల లబ్ధిదారులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. లబ్ధిదారులు కేసీఆర్ పుణ్యమా అంటూ కడుపునిండా తింటూ, కంటినిండా నిద్ర పోతున్నామని వృద్ధులు, డబుల్ బెడ్రూమ్‌ల లబ్ధిదారులు అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌తో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని ఏ బస్తీకి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని వివిధ రూపాల్లో అస్త్రంగా మారుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. ఇతర పార్టీల అభ్యర్థుల కంటే బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో దూసుకెళ్తున్నాడు. ఏ బస్తీ, కాలనీ వీధుల్లోకి వెళ్లినా జై తెలంగాణ... జైజై తెలంగాణ నినాదాలతో నాయకులు కార్యకర్తలు అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు ప్రచారం చేయడం గెలుపు దాదాపు ఖాయమైనట్లేనని పలువురు పేర్కొంటున్నారు. రాంచందర్ రావు, డివిజన్ అధ్యక్షుడు ఎర్రభీష్మాదేవ్,శ్రీశైలం,మహేశ్‌కుమార్,శాంతి, సునీల్‌బిడ్లాన్, సదానంద్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, బాబు, కృష్ణాగౌడ్, శేషు, రమేశ్, పట్లూరి సతీశ్, శ్రీకాంత్ ముదిరాజ్,పల్లవి, ప్రతిభ, బబ్లూసింగ్, అశోక్, పాండురంగ, క్రాంతి, ఆంటోని,కిశోర్, శ్రీకాంత్ యాదవ్, మహేందర్, బబ్బి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు విజయ సూచికగా మొక్క, మంగళహారతులు పడుతున్న మహిళలు

# కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాగేందర్‌బాబ్జి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్

కాచిగూడ,నవంబర్ 24: నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి విజ్ఞప్తి చేశారు. కాలేరును గెలిపించాలని కోరుతూ శుక్రవారం చెప్పల్‌బజార్, నింబోలిఅడ్డా తదితర బస్తీలలో ప్రచారం నిర్వహించి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాగేందర్‌బాబ్జి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నాలుగున్నరేండ్లలోనే అంబర్‌పేటను అభివృద్ధి చేశాడని పేర్కొన్నారు. డాక్టర్ శిరీష యాదవ్,పల్ల ప్రతిభ, శ్రీధర్‌గౌడ్,బబ్లూసింగ్ పాల్గొన్నారు.

# 3వేల కోట్ల స్కాం..మూడేండ్ల జైలు జీవితం

- బీజేపీ అభ్యర్థి కృష్ణయాదవ్‌పై సోషల్ మీడియాలో ట్రోలింగ్

అంబర్‌పేట, నవంబర్ 24: నకిలీ స్టాంపుల కుంభకోణంలో ఇరుక్కున్న అంబర్‌పేట నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సీ కృష్ణయాదవ్ పై సోషల్ మీడియాలో ఆయనకు వ్యతిరేకంగా జోరుగా ట్రోలింగ్ నడుస్తున్నది. '3వేల కోట్ల స్కాం.. మూడేండ్ల జైలు జీవితం..ఇది బీజేపీ అంబర్‌పేట అభ్యర్థి కృష్ణయాదవ్ స్కాముల బాగోతం'..బీజేపీ వదిలిన బాణమే కాంగ్రెస్..అంబర్‌పేటలో బీఆర్ఎస్ ఓట్లను చీల్చడానికే ఈ పని...అయ్యా కృష్ణయాదవ్..2003 నుంచి 2023 వరకు 20 సంవత్సరాలు ఎక్కడ పోయావ్..ఏం చేసినవ్.. అప్పుడు కనబడలేదా ఈ అంబర్‌పేట ప్రజలు..అంటూ వాట్సాప్‌లలో ఫొటోలు చక్కర్లు కొడుతున్నాయి.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత ఎండీ కమర్



అంబర్‌పేట డివిజన్ ఒవైసీ నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండీ కమర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అతడికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సాహెద్,తదితరులు పాల్గొన్నారు. –అంబర్‌పేట, నవంబర్ 24:

## అంబర్‌పేటలో బీఆర్ఎస్‌దే గెలుపు



మోహన్‌రావు గంధ్ర

అంబర్‌పేట, నవంబర్ 24: అంబర్‌పేటలో రెండోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మోహన్‌రావు గంధ్ర అన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ గెలుపును కోరుకుంటున్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 'నమస్తే తెలంగాణ' తో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గులాబీ గాలి వీస్తుందని అన్నారు.

## మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించండి



తెలంగాణ వ్యాప్తంగా పోటీచేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంటేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీల కంటే బీఆర్ఎస్ పార్టీ ఎక్కువ సీట్లు కేటాయించడం శుభసూచికమన్నారు.మున్నూరుకాపు ప్రతినిధులు పాల్గొన్నారు. – కాచిగూడ,నవంబర్ 24:

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)శుక్రవారం ఉందానగర్–తిమ్మాపూర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో ఎదురుగా వచ్చిన రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వివరాల కోసం 8143807592లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.


**ANDHRA MAHILA SABHA COLLEGE OF TEACHER EDUCATION**

O.U.CAMPUS, HYDERABAD-500007

**B.Ed. SPOT ADMISSIONS-2023**

Not reported/Drop out vacancies/Remaining Vacant Seats

Venue: College Premises on 02-12-2023 from 11.00 AM onwards

Contact No. 9440670046

| Sl. No. | Rank | Hall Ticket No. | Name | Methodology | Category | Details of Allotment |
|---|---|---|---|---|---|---|
| 1 | 4968 | 2316001334 | Maddanapalli Soumya | Biological Science | BC-B | REG_BCB_OU_FEMALE |
| 2 | 10177 | 2305102892 | Bodige Mamatha | Biological Science | BC-B | REG_BCB_OU_FEMALE |
| 3 | 802 | 2316001668 | Agaldeeti Prasanna | Biological Science | BC-D | REG_BCD_UNR_FEMALE |
| 4 | 3189 | 2335106073 | Boini Pooja | Biological Science | SC | REG_SC_OU _FEMALE |
| 5 | 3401 | 2315702111 | Perapaka Triveni | Biological Science | SC | REG_SC_UNR_FEMALE |
| 6 | 5863 | 2325102531 | Goguloth Indu | Biological Science | ST | REG_ST OU_FEMALE |
| 7 | 1367 | 2335107029 | Bitla Lavanya | Physical Science | BC-B | REG_OPEN_OU_FEMALE |
| 8 | 4315 | 2315108057 | Kondrapally Swathi | Physical Science | SC | REG_SC_OU _FEMALE |
| 9 | 820 | 2325301743 | Kardas Varalaxml | Mathematics | BC-B | REG_BCB_OU _FEMALE |
| 10 | 1514 | 2325602130 | Bandi Jhansi | Mathematics | BC-B | REG_BCB_OU _FEMALE |
| 11 | 3039 | 2325202084 | M. Preethi | Mathematics | BC-D | REG_BCD_OU _FEMALE |
| 12 | 4003 | 2325602140 | Gulla Shushma | Mathematics | SC | REG_SC_UNR_FEMALE |
| 13 | 1637 | 2315102557 | Palthya Bharathi | Mathematics | ST | REG_ST_OU_FEMALE |
| 14 | 2174 | 2325102464 | Mood Asha | Mathematics | ST | REG_ST_OU _FEMALE |
| 15 | 244 | 2335202224 | Tripti Tiwari | Mathematics | OC | REG_OPEN_UNR_FEMALE |
| 16 | 3776 | 2315102938 | Donadula Shivani | Social Studies | BC-B | REG_BCB_OU_FEMALE |
| 17 | 6731 | 2315105010 | Pachhabotla Niharika | Social Studies | BC-B | REG_BCB_OU_FEMALE |
| 18 | 5013 | 2326602112 | Vema Anusha | Social Studies | BC-D | REG_BCC_UNR_FEMALE |
| 19 | 3933 | 2315102920 | Kunsoth Sanjula | Social Studies | ST | REG_ST_OU_FEMAIE |
| 20 | 8049 | 2315101083 | N. Jyothi | Social Studies | ST | REG_ST_UNR_FEMALE |
| 21 | 1322 | 2335301657 | Arzeena | Social Studies | OC | REG_OPEN_OU_FEMALE |

All the above candidates who are allotted by the Convenor to this College and who did not report till date, should report before 01-12-2023 by 4.00 P.M. Otherwise their admission stands cancelled and will be filled through spot admissions as per TS-EDCET 2023 Convenor Guidelines. Eligible candidates are, invited to appear for Spot Admissions along with necessary original certificates and the fee fixed by the Convertor.

**Sd/- Principal**
**AMS CTE**